సంక్రాంతి శుభాకాంక్షలు

సికింద్రాబాద్, జనవరి 13: సంక్రాంతి పండుగ సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. సంక్రాంతి సకల భోగాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

డిప్యూటీ మేయర్..

ఉస్మానియా యూనివర్సిటీ : నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు.

సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలి

• సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్/అడ్డగుట్ట, జనవరి 13: సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రజా సేవ వ్యవస్థాపక అధ్యక్షుడు,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్ చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం సికింద్రాబాద్ మోండా మార్కెట్ ,టకారాబస్తీలోని ఆయన నివాసంలో పద్మారావుగౌడ్ ప్రారంభించారు. అదేవిధంగా పతంగులను ఎగుర వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుంకు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

పతంగులను ఎగరేసిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

కంటోన్మెంట్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకుడు టింకు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పతంగుల వేడుకల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని పతంగులు ఎగురవేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి : జంపన

చిన్నారులు, యువత పతంగులను ఎగుర వేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బోయిన్‌పల్లి పరిధిలోని బాపూజీనగర్, సంజీవయ్యకాలనీ, చిన్న తోకట్ట, కంసారి బజార్‌తోపాటు పలు ప్రాంతాల్లో చిన్నారులకు జంపన ప్రతాప్ పతంగులు పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యుత్‌వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉండే చోట అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బోయిన్‌పల్లిలో పతంగులను ఎగురవేస్తున్న మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

పతంగులను ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఓయూ సీఐ ఆంజనేయులు, పోలీసు అధికారులు

ఊరెళ్తున్నారా..జాగ్రత్త

• ఓయూ సీఐ ఆంజనేయులు

• బంగారు ఆభరణాలు బ్యాంక్ లాకర్లల్లో పెట్టుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 13: దొంగతనాలు జరగకుండా ఉండాలంటే అప్రమత్తంగా ఉండడమే మార్గమని ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌స్పెక్టర్ పారుపల్లి ఆంజనేయులు చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్తున్న వారు దొంగతనాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆటోతో ప్రచారం చేస్తూ, స్టేషన్ పరిధిలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లకు తాళం వేసి ఊరిళ్లేటప్పుడు ఇరుగు పొరుగు వారితో పాటు తమకు సమాచారం అందించాలన్నారు. నగరంలో ప్రతి రోజూ తాళం వేసిన ఇండ్లల్లో చోరీ అనేది చూస్తున్నామని గుర్తు చేశారు. ప్రజలు బాధ్యతగా ఉండడం ఎంతో ముఖ్యమన్నారు. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవడంతోపాటు బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్లలో ఉంచుకోవాలని సూచించారు. గ్రామాలకు వెళ్తున్న వారు తమ ఇంటి వివరాలను పోలీస్‌స్టేషన్‌లో చెబితే, ఆయా ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో పికెటింగ్‌ను పెంచుతామని వివరించారు. అత్యవసర సమయాల్లో 8712660560, 040-27853570 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆదివారం అంగడి సమస్యను పరిష్కరించండి

అమీర్‌పేట్, జనవరి 13 : సనత్‌నగర్ జెక్ కాలనీ నార్త్ రోడ్డులోని 1, 2, 3 వీధుల్లో ఆదివారం అంగడి పేరుతో కొందరు అక్రమంగా చొరబడుతూ కాలనీ ప్రశాంతత, పరిశుభ్రతలకు భంగం కలిగిస్తున్నారు. ఈ అంశాన్ని జెక్ కాలనీ నివాసితుల ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మల్లు ప్రసాద్, డీఆర్ఎస్ చందులు శనివారం ఉదయం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా అంతర్గత రోడ్లలో ఆదివారాల్లో ఎదురవుతున్న ఇబ్బందికర పరిస్థితులను వారు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే జెక్‌కాలనీ నార్త్ స్ట్రీట్ 1, 2, 3 నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. కాలనీలోని స్ట్రీట్ నంబర్ 3, 4లలో వీడీసీసీ రోడ్ల పనులను కూడా త్వరగా పూర్తి అయ్యేవిధంగా చూస్తామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే తలసానికి వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ మల్లు ప్రసాద్ తదితరులు

కొత్త వ్యక్తులు సంచరిస్తే.. సమాచారమివ్వండి

• బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి

కంటోన్మెంట్, జనవరి 13: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు గ్రామాలకు, విహార యాత్రలకు వెళ్లేటప్పుడు తమ విలువైన ఆభరణాలు, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లల్లో భద్రపరుచుకోవాలని బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి సూచించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీల్లో కొత్తగా తెలియని వ్యక్తులు సంచరిస్తూ అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అందుకు ప్రజలందరూ సహకరించాలని సీఐ కోరారు.

■ క్యాలెండర్ ఆవిష్కరణ

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి బోయిన్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, ప్రవీణ్‌యాదవ్, శేఖర్ ముదిరాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. – కంటోన్మెంట్, జనవరి 13

■ మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డికి నివాళి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం మర్రి చెన్నారెడ్డి జయంతి సందర్భంగా శనివారం ఇందిరాపార్క్‌లోని చెన్నారెడ్డి ఘాట్ వద్ద బీజేపీ నాయకులు రవిప్రసాద్‌గౌడ్, నగరపు శ్యామ్ తదితరులు పూలమాల ఉంచి నివాళులర్పించారు. చిత్రంలో బీజేపీ నేత మర్రి శశిధర్‌రెడ్డి ఉన్నారు. అదేవిధంగా చెన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మర్రి ఆదిత్యరెడ్డి, బన్సీలాల్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్, నారాయణ, శ్రీనివాస్, జగదీశ్, శ్యామ్, హేమలత, పద్మ, శంకర్, మనోజ్‌కుమార్, రాజేందర్, దానయ్య, తదితరులు మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద పూలమాల ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

– సికింద్రాబాద్, బన్సీలాల్‌పేట, జనవరి 13

ఆర్టీసీ సంక్రాంతి శుభాకాంక్షలు

జూబ్లీ బస్టాండ్ ప్రాంగణంలో శనివారం రంగవల్లులతో సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రయాణికులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఉత్సాహంగా.. కైట్, స్వీట్ ఫెస్టివల్

సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో కైట్ , స్వీట్ ఫెస్టివల్ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో స్థానికులతోపాటు విదేశీయులు పాల్గొని వివిధ రూపాల్లో తయారు చేసిన పతంగులను ఎగురవేశారు. రకరకాల పతంగులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల స్వీట్లను ప్రదర్శించడంతో కుటుంబసభ్యులతో కలిసి రుచి చూశారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.S. No. 1022 OF 2023

Between:
Mrs. Sakalya Annapurna ...Plaintiff
AND
Mandal Revenue Officer and another ...Defendants

To,
All Concerned
Please take notice that the above said O.S. has been filed by the Plaintiffs seeking Declaration of Legal Heir of Late Sakalya Venu Shankar. The Hon'ble Court has posted the above said matter on 29-1-2024 for your appearance, if any. Please appear at 10:30 A.M. before the above-mentioned court on 29-1-2024with any objections failing which the above said matter will be decided in your absence and on merits.

(By Order of Hon'ble Court)
Sd/- **Ashish Samat, R. Lakshmi Bhargavi** - Advocates,
H.No. 1-8-54/1/1, 2nd floor, Above Pharma Plus, Sindhi Colony, P.G. Road, Secunderabad 500003
Ph +919550576579

డ్రైనేజీ పైపులైన్ పనులు ప్రారంభం

భోలక్‌పూర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న జలమండలి అధికారులు, బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట్, జనవరి 13 : భోలక్‌పూర్ లోని ఎవర్‌గ్రీన్ కమ్యూనిటీ హాల్ పరిసరాల్లో నివసించే కుటుంబాలకు తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నిధులను మంజూరు చేశారు. దీంతో జలమండలి ఆధ్వర్యంలో శనివారం పనులు ప్రారంభించారు. కలుషిత నీటి సరఫరా కారణాలను అన్వేషించేందుకు, మెయిన్ లైన్ వాల్వ్ పునరుద్ధరణ పనులను చేపట్టారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం బ్రహ్మరెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, లైన్‌మెన్ వినోద్, ముఖేశ్, బీఆర్ఎస్ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో..

హైదరాబాద్ విద్యార్థుల ప్రతిభ

బొల్లారం, జనవరి 13: ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో హైదరాబాద్ ప్లేయర్లు సత్తాచాటారు. నేపాల్ లోని పోఖాన స్టేడియంలో జరిగిన వేర్వేరు క్రీడా విభాగాల్లో పతకాలు కొల్లగొట్టారు. బ్యాడ్మింటన్‌లో సాయిరామ్, వజాహత్ జోడీకి రజతం దక్కగా, బాస్కెట్‌బాల్‌లో గాయత్రి, ఫుట్‌బాల్‌లో కార్తిక్ వెండి పతకాలతో మెరిశారు. స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అండ్ ప్రమోషన్ ఫెడరేషన్(ఎస్‌డీపీఎఫ్) కోచ్ అద్నాన్ అహ్మద్ నేతృత్వంలో వీరంతా భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారు.

ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇండియా టీం సభ్యులు

రాష్ట్రపతి నిలయంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ముగ్గుల పోటీలు,సంప్రదాయ వంటలతో పాటు, సంప్రదాయ దుస్తుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు రాష్ట్రపతి నిలయం అధికారి రజినీప్రియ వెల్లడించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు ఆమె వెల్లడించారు.

– బొల్లారం, జనవరి 13

దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సతీశ్‌కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 13: దళిత క్రైస్తవ దండోరా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా కాశీ సతీశ్ కుమార్, దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్‌గా రఘు ముద్రి పీటర్ నియమితులయ్యారు. ఈ మేరకు దండోరా జాతీయ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ మతస్వేచ్ఛను కల్పించిందని గుర్తు చేశారు. హిందూ మతం నుంచి మారిన దళితులకు మాత్రం రిజర్వేషన్లు రద్దు చేయడం సరికాదన్నారు. ఈ అంశంపై వచ్చే నెలలో వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంక్రాంతి సందడి..

■ కిక్కిరిసిన జూబ్లీ బస్టాండ్

సంక్రాంతి పండుగ సెలవులకు పట్నం వాసులు కుటుంబ సభ్యులతో కలిసి పల్లెకు బయల్దేరారు. శనివారం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు తరలివెళ్లారు. సరిపడా బస్సులు లేకపోవడంతో అవస్థలు పడ్డారు. ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని పలువురు కోరుతున్నారు.